## బీసీ మహిళ లకు 50శాతం సబ్ కోటా కల్పించాలి

మహిళల సబ్‌కోటాకు మద్దతు పలకాలని దిగ్విజయ్ సింగ్‌ను కలిసిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, జయంతి తదితరులు

కాచిగూడ,మార్చి 17: చట్టసభల్లో మహిళలకు కేటాయించిన 33శాతంలో బీసీ మహిళలకు 50శాతం సబ్‌కోటాను కల్పించాలని ఏఐసీసీ ప్రతినిధి దిగ్విజయ్‌సింగ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్రం బీసీ మహిళలకు సబ్ కోటాను కల్పించాలని కోరుతూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, ఉపాధ్యక్షురాలు మట్ట జయంతిగౌడ్, సంయుక్త ఆధ్వర్యంలో ఢిల్లీలో నేడు చేపట్టిన మహిళా బేరికి రావాలని ఢిల్లీలో దిగ్విజయ్ సింగ్ ను ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్లమెంట్‌లో ఆమోదం పొందిన బీసీ మహిళా బిల్లును కేంద్ర ప్రభుత్వం తక్షణమే కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉదయనేత, నందగోపాల్ పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు

కాచిగూడ, మార్చి 17: సామాజిక న్యాయం సాధించేందుకు పోరాటం చేస్తున్న తెలంగాణలోని అన్ని బీసీ సంఘాల సమిష్టి పోరాటాలతో నేడు ప్రభుత్వం దిగివచ్చి అసెంబ్లీలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లు ప్రవేశపెట్టిందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం అన్నారు. సోమవారం కాచిగూడలో ఆయన మాట్లాడుతూ.. అసెంబ్లీలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లు పెట్టి నందుకు సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లును 9వ షెడ్యూల్లో చేర్చాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ బిల్లు ద్వారా బీసీలకు స్థానిక సంస్థలు, విద్యా, ప్రభుత్వ ఉద్యోగాల్లో 42 శాతం వర్తింపజేయడం అభినందనీయమని ఆయన అన్నారు. బీసీ బిల్లుకు కేంద్ర ప్రభుత్వం మద్దతు కోరుతూ ఈనెల 19వ తేదీన అఖిలపక్ష పార్లమెంట్ సభ్యుల మద్దతు కూడగట్టడానికి చలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## సీవరేజీ పైపులైన్ పనుల పరిశీలన

ప్రజలకు మురుగునీటి సమస్యలు లేకుండా చేయడానికి గోల్కొండ అల్కాపూర్ రోడ్డులో జీహెచ్ఎంసీ జలమండలి అధికారులు సీవరేజీ పైపులైన్ పనులు చేపట్టారు. ఈ పనులను సోమవారం కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొయినుద్దీన్ ఆదేశాలతో ఎంఐఎం నాయకుడు ఫర్హాన్ పరిశీలించారు.

–మెహిదీపట్నం, మార్చి 17

# అక్రమాలకు అడ్డాగా టౌన్ ప్లానింగ్‌విభాగం

వినతిపత్రం చూపుతున్న గోషామహల్ బీఆర్ఎస్ నాయకుడు ఎం. ఆనంద్‌కుమార్‌గౌడ్

- గోషా మహల్ బీఆర్ఎస్ నాయకుడు ఎం. ఆనంద్‌కుమార్‌గౌడ్

అబిడ్స్, మార్చి 17: జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ విభాగం అక్రమాలకు అడ్డాగా మారిందని గోషామహల్ బీఆర్ఎస్ నాయకుడు ఎం. ఆనంద్‌కుమార్‌గౌడ్ ఆరోపించారు. ఈ విషయమై గత వారం ప్రజావాణి కార్యక్రమంలో జీహెచ్ఎంసీ కమిషనర్‌కు ఫిర్యాదు చేయగా, వారం రోజుల తర్వాత కలవాలని సూచించినట్లు తెలిపారు. మేరకు సోమవారం జీహెచ్ఎంసీ కమిషనర్ ను కలవడానికి వెళ్లగా ఆయన అందుబాటులో లేక పోవడంతో జీహెచ్ఎంసీ చీఫ్ సిటీ ప్లానర్ శ్రీనివాస్ ను కలిసినట్లు తెలిపారు. అయితే టౌన్ ప్లానింగ్ లో అవకతవకలపై విచారణకు ఆదేశించినట్లు తెలిపారని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉగాది నుంచి శ్రీరామనవమి వరకు ప్రజలు అత్యంత భక్తి, శ్రద్ధలతో నిర్వహించే పూజల సమయంలో గోషామహల్ నియోజకవర్గం లోని అన్ని ఆలయాల్లో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ పార్టీ తరపున జీహెచ్ఎంసీ కమిషనర్ గారిని కలిసి వినతి పత్రం సమర్పించినట్లు తెలిపారు. వేసవికాలం నేపథ్యంలో మంచినీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని, బోర్ వెల్ ఏర్పాటు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి అనుమతి ఇవ్వాలని కోరారు. గోషామహల్ సర్కిల్ పరిధిలో గతంలో ఒక అసిస్టెంట్ సిటీ ప్లానర్, ఆరుగురు సెక్షన్ ఆఫీసర్లు ఉండే వారని ప్రస్తుతం కేవలం ఒక అసిస్టెంట్ సిటీ ప్లానర్, ఒక సెక్షన్ ఆఫీసర్ మాత్రమే విధులు నిర్వహిస్తున్నారని, వెంటనే ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. గోషామహల్ నియోజకవర్గం లోని పాన్ మండి, జ్ఞాన్ బాగ్ కాలనీ, సీనా హోటల్ గల్లి తదితర ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాలపై విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

## కళాకారులకు సత్కారం

నృత్య కళాకారులను సత్కరిస్తున్న వక్తలు

తెలుగు యూనివర్సిటీ, మార్చి 17 : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాగరమ్య సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో నాంపల్లి లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రాంగణంలో గల ఆడిటోరియంలో వనితా నీకు వందనం శీర్షికన నిర్వహించిన కార్యక్రమం ఆద్యంతం ఆహూతులను అలరించింది. రాగరమ్య సంస్థ అధ్యక్షురాలు రమ్యానాయుడు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సంగీత నృత్య ప్రదర్శనలతో ఔత్సాహిక కళాకారులు అలరించారు. ప్రముఖ హాస్య బ్రహ్మ శంకరనారాయణ, కోర్టు సీనియర్ సూపరిండెంట్ పి.వి.పి. అంజనీకుమార్, విశ్రాంత పోలీస్ అధికారిణి ప్రేమారెడ్డి, నృత్య గురువులు కల్పన, లక్ష్మి, శిరీష, అనంతలక్ష్మి, చక్రి మాస్టారు పాల్గొని కళారంగానికి మహిళలు చేస్తున్న కృషిని కొనియాడారు.

## సాహిత్య పురస్కార సభ

సాహిత్య పురస్కారాన్ని బహూకరిస్తున్న వక్తలు

రవీంద్రభారతి, మార్చి 17 : తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, కణ్వాస ట్రస్ట్, ఎం.వి.ఆర్.ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో కథారుషి మునిపల్లె రాజు శతజయంతి సందర్భంగా సాహిత్య పురస్కార సభ సోమవారం రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వక్తలుగా బైస దేవదాసు, అనిల్ అట్లూరి, విహారి విచ్చేసి సాహితీవేత్త సుధామ, సినీ రచయిత పి.చంద్రశేఖర్ ఆజాద్‌కు సాహిత్య పురస్కారాలను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మునిపల్లె రాజు గొప్ప సాహితీవేత్త అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీఎస్ రాంబాబు, బొడ్డపాటి చంద్రశేఖర్, అనిల్ కిశోర్ మునిపల్లె తదితరులు పాల్గొన్నారు.

## బూత్ లెవెల్ ఏజెన్సీ జాబితా ఇవ్వండి

అంబర్‌పేట, మార్చి 17: ప్రతి రాజకీయ పార్టీల నాయకులకు తప్పనిసరిగా బూత్ లెవెల్ ఎజెన్సీ జాబితాను సమర్పించాలని అంబర్‌పేట సర్కిల్ డీసీ మారుతీ దివాకర్ తెలిపారు. స్పెషల్ సమ్మరి రివిజన్ ఆఫ్ ఎలక్టోరల్స్ రోల్స్(1జనవరి 2025) పై అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సోమవారం సర్కిల్ కార్యాలయంలో డీసీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రతి పార్టీ నియోజకవర్గం లోని 236 బూత్‌లకు సంబంధించి బూత్ లెవెల్ ఏజెన్సీల జాబితాను సమర్పించాలని చెప్పారు. అలాగే ఎవరైనా సరే తమ ఓటరు జాబితాలో తప్పొప్పులను కూడా సరిచేసుకోవచ్చన్నారు. 18 సంవత్సరాలు నిండిన వారు ఎవరైనా ఇంకా ఓటరుగా నమోదు చేసుకోకపోతే వెంటనే పేరు నమోదు చేసుకోవాలన్నారు. కొన్ని చోట్ల బీఎల్ఓలు మారిన విషయాన్ని కూడా పార్టీల ప్రతినిధులకు తెలిపారు. అయితే బాగ్‌అంబర్‌పేటలోని తురాబ్‌నగర్, శ్రీనివాసనగర్ కమ్యూనిటిహాల్ లో బూత్‌లలో మార్పులు చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకుడు శంభుల శ్రీకాంత్‌గౌడ్ సూచించారు. ఈ సమావేశంలో బీజేపీ నుంచి ఏడెల్లి అజయ్‌కుమార్, కెంచె చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ నుంచి మహ్మద్ ఫరీద్, టీడీపీ నుంచి ఇ.భానుప్రకాశ్‌లతో పాటు ఏఈఆర్ఓలు పి.రవీందర్, బి.రవీందర్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డీసీ మారుతీ దివాకర్

## రహీం పురాలో జూనియర్ కళాశాల ఏర్పాటుకు చర్యలు

పదోతరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో కరస్పాండెంట్ ఠాగూర్ జితేందర్‌సింగ్

అబిడ్స్, మార్చి 17: రహీంపురాలోని రిలయన్స్ హైటెక్ పాఠశాల ఆధ్వర్యంలో జూనియర్ కళాశాలను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆ పాఠశాల కరస్పాండెంట్ ఠాగూర్ జితేందర్ సింగ్ అన్నారు. పాఠశాల పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమానికి ఆయన విచ్చేసి ప్రసంగించారు. విద్యార్థులకు చదువులో పదవ తరగతి ఓ మైలు రాయి అని పేర్కొన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి జీపీఎస్ సాధించేందుకు కృషి చేయాలని సూచించారు. భవిష్యత్తులో ఓ గమ్యాన్ని ఏర్పరచుకొని ముందుకు సాగాలన్నారు. పిల్లల పెరుగుదల విద్యాభివృద్ధి విషయంలో తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. ప్రిన్సిపాల్ ఠాగూర్ నిశాసింగ్ పాల్గొన్నారు.

## సాహిత్య పురస్కార సభ



సాహిత్య పురస్కారాన్ని బహూకరిస్తున్న వక్తలు

రవీంద్రభారతి, మార్చి 17 : తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, కణ్వాస ట్రస్ట్, ఎం.వి.ఆర్.ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో కథారుషి మునిపల్లె రాజు శతజయంతి సందర్భంగా సాహిత్య పురస్కార సభ సోమవారం రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వక్తలుగా బైస దేవదాసు, అనిల్ అట్లూరి, విహారి విచ్చేసి సాహితీవేత్త సుధామ, సినీ రచయిత పి.చంద్రశేఖర్ ఆజాద్‌కు సాహిత్య పురస్కారాలను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మునిపల్లె రాజు గొప్ప సాహితీవేత్త అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీఎస్ రాంబాబు, బొడ్డపాటి చంద్రశేఖర్, అనిల్ కిశోర్ మునిపల్లె తదితరులు పాల్గొన్నారు.

## వాకర్స్ అసోసియేషన్ నూతన కమిటీ

కార్వాన్‌లోని కుల్సుంపురా పార్కు నూతన కమిటీ ప్రతినిధులను సన్మానించిన సభ్యులు

కార్వాన్, మార్చి17 : కార్వాన్‌లోని కుల్సుంపురా పార్కు అభివృద్ధి కోసం తమవంతు కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన నూతన కమిటీ సభ్యులు అన్నారు. శిథిలావస్థలో ఉన్న కుల్సుంపురా పార్కును బాగు చేయాలనే ఉద్దేశంతో స్థానికులు గత 8 ఏండ్ల క్రితం వాకర్స్ కమిటీని ఏర్పాటు చేసుకొని పార్కును అన్ని విధాలా తీర్చిదిద్దారు. దీంతో స్థానికులు ఉదయం సాయంత్రం వాకింగ్‌కు ఉపయోగిస్తున్నారు. వాకింగ్‌కు వచ్చే స్థానికులు అందరూ మంచి సమన్వయంతో కమిటీని ఏర్పాటు చేసుకొని అభివృద్ధి సాగిస్తున్నారు. ఇందులో భాగంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా సందా శ్రీధర్ సాగర్, ఉపాధ్యక్షుడిగా జొన్నకుంటి మధుసుదన్, ప్రధాన కార్యదర్శి గా పింజర్ల శ్రీనివాస్, కోశాధికారిగా మనోజ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ప్రతినిధులను ఘనంగా సన్మానించారు. నూతన కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ.. కుల్సుంపురా పార్కు అభివృద్ధి కోసం సభ్యులందరం కలిసి కట్టుగా పాటుపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు రామ్ కుమార్, మోహన్ రావు, క్రిష్ణ, లక్ష్మణ్ నరసింహాచారి, వెంకటేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్‌ను అవమానిస్తే తగిన బుద్ధి చెబుతాం

గోల్నాక, మార్చి 17: బీఆర్ఎస్ అధినేత, తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను సీఎం రేవంత్‌రెడ్డి అవమానిస్తూ అనుచిత వ్యాఖ్యలు చేస్తే తగిన బుద్ధి చెబుతామని అంబర్ పేట నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకుడు దూసరి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. సోమవారం ఆయన గోల్నాకలో మాట్లాడుతూ.. స్టేషన్ ఘన పూర్‌లో నిర్వహించిన సభలో సీఎం రేవంత్‌రెడ్డి కేసీఆర్‌పై నోటికి వచ్చినట్లు మాట్లాడారని అన్నారు. చావు నోట్లో తలపెట్టి తెలంగాణను సాధించిన కేసీఆర్‌ను విమర్శించడం రేవంత్ రెడ్డికి తగదని ఆయన అన్నారు.

## విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

విద్యార్థులతో డిప్యూటీ ఎంఈవో యాదయ్య, పీఈటీ లక్ష్మణ్‌నాయక్

కాచిగూడ, మార్చి 17: విద్యార్థులు విద్యతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని విద్యాశాఖ డిప్యూటీ ఎంఈవో యాదయ్య సూచించారు. భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్, హైదరాబాద్ జిల్లా సంయుక్త ఫెయిత్ ప్రేయర్ సెలబ్రేషన్స్ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులను రేపటి పౌరులుగా ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శాంతాదేవి రాథోడ్, ఆకారపు కళావతి, చిలుక ఉషారాణి, పాఠశాల పీఈటీ వి.లక్ష్మణ్ నాయక్, రామ్ నాయక్, అనిత, హేమ, ప్రియదర్శినితో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ



చెక్కులను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ మహాలక్ష్మి, తాసీల్దార్ ప్రేమ్‌కుమార్

అబిడ్స్, మార్చి 17 : నాంపల్లి మండలం పరిధిలోని కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. నాంపల్లి తాసీల్దార్ కార్యాలయంలో తాసీల్దార్ ప్రేమ్‌కుమార్ ఈ చెక్కుల పంపిణీ చేపట్టారు. హిమాయత్‌నగర్ కార్పొరేటర్ మహాలక్ష్మి రమణ గౌడ్ కల్యాణలక్ష్మి లబ్ధిదారులు 8 మందికి, షాదిముబారక్ లబ్ధిదారులు పది మందికి చెక్కులను పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా నాంపల్లి తాసీల్దార్ ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ.. అర్హులైన వారు దళారులను ఆశ్రయించకుండా నేరుగా కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వారికి సకాలంలో లబ్ధి చేకూరేలా చూస్తామని అన్నారు. ఆర్ఐ అశ్విన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంబీఏ రీవాల్యూయేషన్ ఫలితాలు విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ : ఓయూ పరిధిలోని ఐదేండ్ల ఇంటిగ్రేటెడ్ ఎంబీఏ పరీక్షల రీవాల్యూయేషన్ ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత ఆగస్టులో జరిగిన ఎంబీఏ సెమిస్టర్ రెగ్యులర్, బ్యాక్‌లాక్ పరీక్షల రీవాల్యూయేషన్ ఫలితాలను విడుదల చేసినట్లు పేర్కొన్నా రు. ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవాలని తెలిపారు.

## డిగ్రీ పరీక్షా తేదీలు ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ : ఓయూ పరిధిలోని అన్ని డిగ్రీ కోర్సుల పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీఏ, బీకాం, బీఎస్సీ, బీఎస్‌డబ్ల్యూ, బీబీఏ (రెగ్యులర్), బీబీఏ (బిజినెస్ అనాలటిక్స్), బీబీఏ (రిటైల్ ఆపరేషన్స్), బీబీఏ (లాజిస్టిక్స్), బీబీఏ(ఫ్యాషన్ మేనేజ్‌మెంట్), బీబీఏ (ఫ్యాషన్ డిజైన్ మేనేజ్‌మెంట్) తదితర కోర్సుల నాలుగు, ఆరో సెమిస్టర్ రెగ్యులర్, మొదటి, రెండు, నాలుగు, ఆరో సెమిస్టర్ బ్యాక్‌లాగ్ పరీక్షలను వచ్చే నెల 8 నుంచి నిర్వహించనున్నట్లు ప్రకటించారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ www. osmania.ac.inలో చూసుకోవాలని సూచించారు.

## పీజీ కోర్సుల వన్‌టైమ్ చాన్స్ పరీక్షా తేదీలు ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ : ఓయూ పరిధిలోని పీజీ కోర్సుల వన్ టైం చాన్స్ పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఏ, ఎంకామ్, ఎమ్మెస్సీ తదితర కోర్సుల మొదటి, మూడో సెమిస్టర్ వన్ టైం ఛాన్స్ బ్యాక్‌లాగ్ పరీక్షలను ఈనెల 18 నుంచి నిర్వహించనున్నట్లు ప్రకటించారు. పూర్తి వివరాలను వెబ్‌సైట్‌లో చూ సుకోవాలి.

## ఎంఈడీ పరీక్ష ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ పరిధిలోని ఎంఈడీ పరీక్ష ఫీజును స్వీకరిస్తున్నట్లు ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఈడీ మొదటి సెమిస్టర్ రెగ్యులర్ పరీక్ష ఫీజును ఈనెల 25లోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని చెప్పారు. రూ. 200 అపరాధ రుసుముతో 28 వరకు చెల్లించవచ్చన్నారు. ఈ పరీక్షలను వచ్చే నెలలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని, వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవాలని తెలిపారు.

## విద్యార్థులకు కంటి పరీక్షలు తప్పనిసరిగా చేయించాలి

కంటి పరీక్షలపై అవగాహన కల్పిస్తున్న కార్పొరేటర్ బి.పద్మారెడ్డి

అంబర్‌పేట, మార్చి 17: బాగ్‌అంబర్‌పేట డివిజన్ బతుకమ్మకుంట వాంబే కాలనీలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులకు కంటి పరీక్షలపై అవగాహన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కంటి పరీక్షలు తప్పనిసరిగా చేయించాలని అన్నారు. ప్రతి విద్యార్థి విధిగా కంటి పరీక్షలు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు రమేశ్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## మహిళ లకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

అవార్డులు బహూకరిస్తున్న సినీ నటుడు సుమన్

రవీంద్రభారతి, మార్చి17: మహిళలకు అన్ని రంగాలలో 50 శాతం రిజర్వేషన్లు కల్పించినప్పుడే సమన్యాయం జరుగుతుందని ప్రముఖ సినీనటుడు సుమన్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాలను సోమవారం యామిని స్టూడియోస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో రవీంద్రభారతిలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వక్తగా విచ్చేసిన సుమన్ జ్యోతి ప్రజ్వలనం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులను ధైర్యంగా ఎదుర్కోవాలని అన్నారు. యామిని సంస్థ వివిధ రంగాలలో సేవలందించిన వారిని గుర్తించి అవార్డులు అందజేయడం అభినందనీయమని అన్నారు. సినీ నటి శివపార్వతి, పి.మల్లారెడ్డి, ఇందిరా శోభన్, సంస్థ అధ్యక్షురాలు యామిని తదితరులు పాల్గొన్నారు.

## గో రక్షణకు హిందూ సమాజాన్ని చైతన్యం చేయాలి

కోఠిలోని వీహెచ్‌పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూన్న వీహెచ్‌పీ జాతీయ సహ కార్యదర్శి కేశవ్‌జీ

జియాగూడ, మార్చి 17: భారతీయ జీవనాడి గోవు అని.. గో రక్షణ కోసం హిందూ సమాజాన్ని చైతన్యం చేసి భారీ జనాందోళన కార్యక్రమాలు నిర్వహించాలని విశ్వహిందూ పరిషత్ జాతీయ సహకార్య దర్శి , గోరక్ష అఖిల భారత సహ ప్రముఖ్ ఆకారపు కేశవ్‌జీ పిలుపు నిచ్చారు. భారతీయతకు, హిందూ జీవన విధానానికి మూలం గోవు అని ఆయన అన్నారు. సోమవారం విశ్వహిందూ పరిషత్ గోరక్ష విభాగం రాష్ట్రస్థాయి సమావేశం కోఠి లోని రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి వీహెచ్‌పీ జాతీయ సహ కార్యదర్శి కేశవ్‌జీ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ... గోరక్ష ఉద్యమాన్ని గ్రామస్థాయి నుంచే మొదలు కావాలని చెప్పారు. గ్రామ గ్రామాన గోరక్షణ కోసం యువకులు కమిటీలుగా ఏర్పడాలని పేర్కొన్నారు. గో ఉద్యమానికి ఎంతో చరిత్ర ఉందని వివరించారు. గోవు అనేది కేవలం ఒక ప్రాణి మాత్రమే కాదని, భారతీయ జీవన విధానానికి ప్రాణం అని అన్నారు. గోరక్షణ కోసం చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం పాకులాడుతూ..గో వధను ప్రోత్సహించే పాలకులకు హిందూ సమాజం ఒకటిగా నిలమబడి బుద్ధి చెప్పాలని ఆయన అన్నారు. రాజకీయ నాయకులు కుటిల బుద్ధి కారణంగా ఇప్పటికే గోసంతతి అంతరించిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. గోవు పాలు, పెరుగు, వెన్న, నెయ్యి, పేడ, మూత్రం అన్నీ ఔషధాలతో కూడినవని వివరించారు. వచ్చే రెండు నెలలలో నిర్వహించే గోరక్ష కార్యక్రమాల ప్రణాళికను తెలంగాణ విశ్వ హిందూ పరిషత్ గోరక్ష విభాగం నిర్ణయించింది. గ్రామాలు, మండలాల వారీగా గోరక్ష చట్టాలను కఠినంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయా సంబంధిత అధికారులను కలిసేందుకు నిర్ణయం తీసుకున్నారు. గ్రామస్థాయి వరకు గోరక్ష సమితులను ఏర్పాటు చేయాలని, ఏప్రిల్ లో జిల్లా లవారీగా కార్యకర్తల సమావేవాలు నిర్వహించాలని, రైతులు..ఆయుర్వేద డాక్టర్ల సదస్సులు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పరాయితం లక్ష్మీనారాయణ, దక్షిణ భారత గోరక్ష ప్రముఖ్ యాదగిరిరావు, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ క్షేత్ర గో సేవ ప్రముఖ్ ఆకుతోట రామారావు, తెలంగాణ రాష్ట్ర ప్రముఖ్ ఇసంపల్లి వెంకన్న, సహ ప్రముఖ్ రమేశ్, డా ప్రశాంత్ నీంకార్, కార్యవర్గ సభ్యులు రాధా కృష్ణా రెడ్డి, పగుడాకుల బాలస్వామి, ప్రచార ప్రసార ప్రముఖ్, శ్యాం, శివానంద, మంగళ, స్వరాజ్య లక్ష్మి, శ్రీధర్ నిజామాబాద్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందు

కార్వాన్ నియోజకవర్గ టోలిచౌకి డివిజన్ ఎండీ లైన్స్ లో సమయం ఏరియా ప్రెసిడెంట్ అబూషేర్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ, కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొయినుద్దీన్ తో కల్సి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓవైసీ మాట్లాడుతూ రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందులను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్పొరేటర్లు ఎండి నసీరుద్దీన్, హరుణ్ ఫర్హాన్ తదితరులు పాల్గొన్నారు.

– మెహిదీపట్నం, మార్చి 17

మాసబ్ ట్యాంక్ ఫస్ట్ లాన్సర్లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మసీదులలో జరుపుకునే ప్రార్థనలతో ఆధ్యాత్మికత పెరుగుతుందన్నారు.

– మెహిదీపట్నం, మార్చి 17

## పండుగలను ఆనందంగా జరుపుకోవాలి

ప్రజలు పండుగలను కలిసిమెలిసి ఆనందంగా జరుపుకోవాలని దక్షిణ పశ్చిమ మండలం డిసిపి చంద్రమోహన్ అన్నారు. సోమవారం రాత్రి లంగర్ హౌస్ పోలీసుల ఆధ్వర్యంలో మైత్రి పీస్ కమిటీ, మసీద్ కమిటీ, స్థానిక నాయకులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డీసీపీ చంద్రమోహన్ మాట్లాడుతూ రంజాన్ మాసంలో ప్రతి ఒక్కరూ నిబద్ధతతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ ఇక్బాల్ సిద్ధికి, గోల్కొండ ఏసీపీ సయ్యద్ ఫయాజ్, లంగర్ హౌస్, గోల్కొండ పోలీస్ స్టేషన్ల ఇన్స్పెక్టర్లు రఘు కుమార్, సైదులు పాల్గొన్నారు.

– మెహిదీపట్నం, మార్చి 17